మెదక్ నూతన కలెక్టరేట్‌లో మొదటి ప్రజావాణి దరఖాస్తులు

స్వీకరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



4 లో




# మనం

## మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

మంగళవారం । 29। ఆగస్టు । 2023 । పేజీలు : 6





# ప్రజల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు

-దరఖాస్తులకే పరిమితమైన కాంగ్రెస్

-మొదలుకాని కాషాయ కసరత్తు

సిద్దిపేట, ఆగస్టు 28, మనం న్యూస్ ప్రతినిధిః రాబోయే సార్వత్రిక ఎన్నికలను అన్ని పార్టీలు అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న వేళ జనం బాట పట్టేందుకు సిద్ధమయ్యారు. ఎవరికి వారుగా అధికారమే లక్ష్యమంటూ స్టేట్‌మెంట్‌లిస్తూ కార్యకర్తల్లో జోష్‌ను నింపే ప్రయత్నం చేస్తున్నారు. మాటలు మాత్రం కోటలు దాటుతున్నా ఆచరణలో మాత్రం విపక్ష పార్టీలు సరైన వ్యూహాన్ని రచించడం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది కార్యకర్తల్లో. రాబోయే ఎన్నికల్లో అధికారం దక్కాలంటే అత్యంత వ్యూహాత్మకంగా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయాల్సిన అవసరం ఉంది. అన్నింటికంటే ముఖ్యంగా కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం సడలకుండా



ఎప్పటికప్పుడు వారిలో జోష్‌ను నింపుతూ ఎన్నికల సమరానికి సిద్ధం కావాల్సి ఉంటుంది. ఏ పార్టీకైనా కార్యకర్తలు ఎంత బలమో, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి ఎంపిక కూడా అంతే మైలేజ్‌ను తీసుకువస్తుంది. అభ్యర్థుల ఎంపికను బట్టే కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో పని చేసే అవకాశమూ ఉంటుంది. ఈ సూత్రం అన్ని రాజకీయ పార్టీలకు సుస్పష్టంగా తెలిసినప్పటికీ ఎన్నికల వేళ ఎవరైతే దూకుడు వైఖరిని ప్రదర్శిస్తారో వారే ప్రజల మనసును చూరగొనే అవకాశం ఉంటుంది.

రాబోయే ఎన్నికలకు సిద్ధం కావడంలో మిగతా 2లో..

దుద్దెడ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పూజలు

2 లో



# ఆందోళన వద్దు... హుస్నాబాద్ మనదే

- ఎమ్మెల్యే అసమర్థుడు
- పదేళ్లు గడుస్తున్న గౌరవెల్లిని ప్రారంభించలేదు
- ఎంత మందికి డబుల్ బెడ్‌రూమ్‌లు ఇచ్చారో చెప్పాలి
- సిద్దిపేటలో కలిపినపుడు ప్రేక్షకపాత్ర ఎందుకు వహించారు
- కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు పొన్నం ప్రభాకర్ గౌడ్

3 లో



# ప్రజల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు

మొదటి పేజీ తరువాయి..

భారత రాష్ట్ర సమితి ఓ అడుగు ముందుందనే చెప్పవచ్చు. ఇప్పటికే రెండుమార్లు అధికారాన్ని చేపట్టిన బిఆర్ఎస్ మూడో విజయం కోసం తమ వేగాన్ని కూడా అమలు చేస్తూ వస్తోంది. రాబోయే మూడు నెలల్లో ఎన్నికలుంటాయనే అభిప్రాయంతో ప్రజల్లో, కార్యకర్తల్లో ఇప్పటి నుంచే పార్టీపట్ల నిర్ణయానికి వచ్చేలా వారిని సిద్ధం చేసేందుకు ఏకకాలంలో 115 మంది అభ్యర్థులను ప్రకటించి ప్రతిపక్షాలను సైతం ఔరా అనిపించింది. మెజార్టీ స్థానాల్లో ముఖ్యంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో సిట్టింగ్‌లు, గతంలో ఓడిపోయిన వారికే మరోసారి అవకాశం ఇచ్చి వారిపట్ల పార్టీ అత్యంత విశ్వాసాన్ని ప్రకటించింది. అభ్యర్థులను ప్రకటిస్తూనే పార్టీ అధినేత కేసీఆర్ చివరి నిమిషంలో మార్పులు జరగొచ్చన్న సున్నితమైన హెచ్చరిక చేయడంతో మొదటి లిస్టులో అభ్యర్థిత్వాన్ని దక్కించుకున్న వారంతా ప్రజల్లో మమేకమవుతూ నిత్యం, నియోజకవర్గంలోనే ఉంటూ పార్టీ బలం, సంక్షేమ పథకాల పనితీరును పరిశీలిస్తూ ఎక్కడెక్కడ లోపాలున్నాయో సరిదిద్దుకునే ప్రయత్నంలో బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో ఎన్నికలంటే ఎప్పుడూ నూతనత్వాన్ని ప్రదర్శించే సిద్దిపేటలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి హరీష్‌రావుకు అనుగుణంగా ఏకగ్రీవ తీర్మానాలూ మొదలయ్యాయి. కాంగ్రెస్ విషయానికి వస్తే మెజార్టీ స్థానాలు మావేనంటూ చెప్పుకుంటున్న వేళ అభ్యర్థుల ప్రకటనలో ఆలస్యమవుతుందనే అభిప్రాయమూ కార్యకర్తల్లో వ్యక్తమవుతోంది. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అధికారంలోకి వస్తామనే ధీమాను కార్యకర్తలు వ్యక్తం చేస్తున్న వేళ అభ్యర్థుల ఎంపికే వారిని ఆలోచనలో పడేసిందని చెప్పవచ్చు. మొన్నటి 25వ తేదీ వరకు స్వీకరించిన ఆశావహుల దరఖాస్తులు టిపిసిసి వాటిని గ్రౌండింగ్ చేసి అభ్యర్థులను ప్రకటించేందుకు కాసింత సమయం పట్టే అవకాశం ఉంది. ఉమ్మడి జిల్లాలోని మూడు, నాలుగు స్థానాల్లో ఊహించిన పేర్లే బరిలో దిగనుండగా మిగతా నియోజకవర్గాల్లో అన్నీ కొత్త ముఖాలే కనిపించనున్నాయి. సిద్దిపేట నుండి పదిమందికి పైగా ఆశావహులు, మిగిలిన నియోజకవర్గాల నుండి ఒకరి కంటే ఎక్కువగా అభ్యర్థిత్వానికి దరఖాస్తు చేసుకోవడంతో టికెట్ ఎవరికి వస్తుందోనన్న టెన్షన్ కార్యకర్తల్లో నెలకొంది. విజయమే లక్ష్యంగా వడివడిగా అడుగులు వేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను ముందస్తుగా ప్రకటిస్తే తప్ప ఆశించిన ఫలితాలు అనుకూలంగా పొందడంలో మాత్రం విఫలమవుతారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అభ్యర్థి విషయంలో క్లారిటీ వస్తే మిగిలిన నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకొని ప్రజల్లోకి వెళ్లిపార్టీ మేనిఫెస్టో ప్రతి ఇంటికి చేర్చే బాధ్యత ఉంటుందనే అభిప్రాయం కార్యకర్తల్లో వ్యక్తమవుతోంది. ఇకపోతే కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ నెక్ట్స్ టార్గె తెలంగాణే అంటూ గత రెండు సంవత్సరాలుగా ఊదరగొడుతున్నా స్థానికంగా పరిస్థితులు మాత్రం అలా కనిపించడం లేదు. ఉమ్మడి జిల్లాలో దుబ్బాక నియోజకవర్గం తప్పితే పార్టీకి ప్రాతినిధ్యం కరువు. అలాంటి వేళ అభ్యర్థులను ముందస్తుగా ప్రకటించడంతోపాటు చరిష్మా కలిగిన నాయకులు ప్రచారాన్ని విరివిగా నిర్వహిస్తే స్థానిక కార్యకర్తలు, కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల జాబితాను ఇంటింటికి తీసుకువెళ్లి ఓటును అభ్యర్థించే అవకాశమూ లేకపోలేదు. బలమైన క్యాడర్ లేకపోయినప్పటికీ యువతపైనే ఆశలను పెట్టుకొని మార్పు అనివార్యమని ప్రకటిస్తున్న బీజేపి ఎన్నికల సమయం దగ్గర పడుతున్నకొద్దీ ఆశించిన స్థాయిలో కార్యక్రమాలలో వేగం పెంచడం తగ్గిందనే చెప్పవచ్చు. ఆయా రాష్ట్రాలకు చెందిన ఎమ్మెల్యేను పార్టీ ఇంచార్జ్‌లుగా ఒక్కో నియోజకవర్గానికి నియమించి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను, బలాబలాలను బేరీజు వేసుకున్న బీజేపి ఇప్పటికైనా నాన్చివేత ధోరణి వీడి అభ్యర్థులను ప్రకటించి రంగంలోకి దింపితే తప్ప ఆశించిన ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. ఏది ఏమైనా అభ్యర్థుల ప్రకటన, ప్రచారంలో మాత్రం బిఆర్ఎస్ పార్టీ దూసుకుపోతున్న వేళ విపక్ష కాంగ్రెస్, బీజేపిలు అధికార బిఆర్ఎస్‌ను ఎలా ఎదుర్కొంటాయో చూడాలంటే అభ్యర్థుల ప్రకటన వరకు ఆగాల్సిందే.



## సమాజంలో అందరూ సమానమే

### -సిపి శ్వేత



సిద్దిపేట, ఆగస్టు 28, మనం న్యూస్ ప్రతి నిధిః సమాజంలో ఆడ, మగ అనే తేడా లేకుం డా సమన్యాయంగా ఉంటేనే సమాజం అభివృద్ధి పథంలో నడు్స్తుందని సిపి శ్వేత తెలిపారు. సోమవారం జెండర్ సెన్సిటైజేషన్ ఫర్ యూత్ అనే కార్యక్రమం శివమ్స్ గార్డెన్స్‌లో అజీమ్‌ప్రేమ్‌జీ, స్వార్డ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపి శ్వేత ప్రాతినిధ్యం వహిం చారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పట్టణాల్లోని ప్రజలకు యూత్ పిల్లలకు ఫోక్సో, మహిళల రక్షణకై ఉన్న చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. మహిళల రక్షణకు రూపొందించిన అన్ని చట్టాలను గౌరవించాలన్నారు. దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు పెద్దపీట వేస్తున్నాయన్నారు.

## ఫేక్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలి

సిద్దిపేట, ఆగస్టు 28, మనం న్యూస్ ప్రతినిధిః సిద్దిపేట మున్సిపల్ కమీషనర్ పేరుతో ఫేక్ నెంబర్ సృష్టించి ప్రజలను మోసం చేస్తున్నారని ఇట్టి మోసపూరిత వార్తలకు పట్టణ ప్రజలు జాగ్రత్త వహించాలని మున్సిపల్ కమీషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. 9391822851 దివాకర్ నాయకుడు అనే పేరుతో ఎవరు కాల్ చేసినా స్పందించవద్దని, ఇట్టి నెంబర్‌తో కాల్ చేసి ఇంటి పన్ను, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్ లాంటి పన్నులు చెల్లించడానికి చివరి తేదీ అని నమ్మించడానికి ప్రయత్నించినా స్పందించవద్దన్నారు. గూగుల్ పే, ఫోన్ పే ద్వారా చెల్లించాలని అడిగినా పంపరాదని తెలిపారు. ఎలాంటి మున్సిపల్‌పరమైన పన్నులైనా మున్సిపల్ కార్యాలయంలో చెల్లించాలన్నారు.

## ప్రతిభా బంగారు నంది అవార్డు అందుకున్న మాంకాల నవీన్‌కుమార్



సిద్దిపేట, ఆగస్టు 28, మనం న్యూస్ ప్రతినిధిః మానవ సేవయే మాధవ సేవగా భావించి పలు సేవా సంస్థల ద్వారా సేవలందిస్తున్న సంతోషిమాత దేవాలయ ఛైర్మన్ మాంకాల నవీన్‌కుమార్‌కు శ్రీ మంజునాథ ఫౌండేషన్ ద్వారా ప్రతిభా బంగారు నంది అవార్డును హైదరాబాద్ రవీంద్ర భారతిలో అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మాంకాల నవీన్ కుమార్ మాట్లాడుతూ ఉన్నదాంట్లో కొంత సమాజానికి ఇచ్చి తృప్తి పడాలని, ప్రతి మనిషి మానవ్వాన్ని కలిగి ఉండాలన్నారు. అవార్డు మరింత బాధ్యత పెంచింద ని, అవార్డు అందించినందుకు ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామీణ క్రీడాకారులను వెలికితీసేందుకు క్రీడా పోటీలు

### - క్రీడల్లో గెలుపోటములు సహజమే

### - ఎంపీపీ కొక్కుల కీర్తి



కోహెడ,ఆగస్టు 28,(మనం న్యూస్)ః గ్రామీణ క్రీడాకారులను వెలికితీసేందుకు క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని కోహెడ ఎంపీపీ కొక్కుల కీర్తి అన్నారు. మండలంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఎస్.జి.ఎస్.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కీర్తి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం గ్రామీణ ప్రాంతాల్లోని యువత ప్రతిభను వెలికితీసేందుకు మండల స్థాయి క్రీడా పోటీలను ఏర్పాటు చేసామన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించేందుకు ఇది ఒక గొప్ప అవకాశం అన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లి కోహెడ మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆమె కోరారు. మండలంలోని విద్యార్థిని, విద్యార్థులు, యువత పోటీల్లో పాల్గొనాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో పావని, గేమ్స్ ఇంచార్జీ మహేందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, వేణుకుమార్, స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్, పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.



## ఎమ్మెల్యే సతీశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### - గ్రామ గ్రామాన సమన్వయ కమిటీలు

### - బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్

కోహెడ,ఆగస్టు 28,(మనం న్యూస్)ః రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ ఎమ్మెల్యేగా వొడితల సతీశ్‌కుమార్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్ అన్నారు. మండలంలోని కాచాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ ఇంచార్జ్ కొక్కుల సురేశ్ ఆధ్వర్యంలో గ్రామ సమన్వయ కమిటీ వేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాచాపూర్ చిరకాల వాంఛ అయిన కాచాపూర్ గ్రామ బ్రిడ్జిని అడగగానే మంజూరీ చేసారన్నారు. అంతే కాకుండా గ్రామంలో అన్ని వీధుల్లో సీసీ రోడ్లు వేయడం జరిగిందన్నారు. గ్రామంలో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు భారీ మెజార్టీ వచ్చేందుకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగసముద్రాల గ్రామ సర్పంచ్ తైదల రవీందర్, కాచాపూర్ గ్రామ సర్పంచ్ ఎనగందుల తిరుపతి, కాచాపూర్ ఎంపీటీసీ సుజాత, గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ సారయ్య, మాజీ సర్పంచ్ గొండ శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆవుల చిన్న మహేందర్, వార్డు మెంబర్లు అనుబంధ సంఘాల నాయకులు, తదితరులున్నారు.

## దుద్దెడ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పూజలు

కొండపాక, ఆగస్టు 28, మనం న్యూస్ః రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కొండపాక మండలం దుద్దెడ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఆదివారం రాత్రి సిద్దిపేట కోమటి చెరువులో జరిగిన డ్రోన్ షోలో పాల్గొన్న మంత్రి దారి మధ్యలో ఉన్న దుద్దెడ దేవాలయం వద్ద కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహదేవ్‌పూర్ ఆధ్వర్యంలో గౌడ సంఘం ప్రతినిధులు మంత్రికి ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు బాలచందర్ గౌడ్, పెద్దెంకుల శ్రీనివాస్ గౌడ్, ఆరెపల్లి శ్రీనివాస్ గౌడ్, దుర్గయ్య తదితరులు ఉన్నారు.

# ఆందోళన వద్దు... హుస్నాబాద్ మనదే

హుస్నాబాద్,ఆగస్టు 28,(మనం న్యూస్)ః హుస్నాబాద్ నియోజకవర్గ కార్యకర్తలెవరూ అందోళన చెందవద్దు అని హుస్నాబాద్ టిక్కెటు కాంగ్రెస్ పార్టీదే అని కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశాన్ని రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ ఇటీవల మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన పార్లమెంట్ సభ్యుడిగా నేను చేసిన అభివృద్ధి ఎంటని ఆయన ప్రశ్నించడం జరిగిందన్నారు. కరీంనగర్ లోక్‌సభ ప్రాతినిధ్యం వహించినపుడు చేసిన అభివృద్ధికి సంబంధించిన వివరాలను మీడియా ముఖంగా మీకు తెలుపుతున్నాను ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే అంటే గౌరవం...విద్యాసంస్థలకు అధినేతగా, వారంటే వారి కుటుంబ సభ్యులు పెద్దలు కెప్టెన్ లక్ష్మీకాంతరావు అంటే మరింత గౌరవం అన్నారు. ఉన్నది ఉన్నట్టుగా హుస్నాబాద్ ప్రజల సంక్షేమం కొరకు హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యుడిగా మీరు సమర్ధవంతంగా వ్యవహరించలేదని చెప్పడానికి వంద కారణాలున్నాయి అన్నారు. వంద కారణాలను రుజువు చేస్తామని ఆయన తెలిపారు. వ్యక్తిగతంగా నేను ఏవరిని విమర్శించడం లేదన్నారు. హుస్నాబాద్ శాసనసభ్యుడిగా, అధికార పార్టీ ఎమ్మెల్యేగా హుస్నాబాద్ నియోజకవర్గానికి మీరు చేసిన అభివృద్ధి ఏందని ప్రశ్నిస్తున్నమన్నారు. పెన్షన్‌లు, సీఎం రిలీఫ్ ఫండ్, షాదీముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలు ఇవ్వడం అభివృద్ధి కాదన్నారు. పక్కన ఉన్నటువంటి సిద్దిపేట నియోజకవర్గంలాగా హుస్నాబాద్‌ను ఎందుకు అభివృద్ధి పరచలేదన్నారు. పేద ప్రజలకు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎంత మందికి డబుల్ బెడ్‌రూమ్‌లు ఇప్పించారో చెప్పాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురి అవుతున్నాయని మనం తెలంగాణ సాధించుకున్నామని తెలంగాణ కోసం కొట్లాడటం జరిగిందన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు కాంగ్రెస్ హయంలోనే టన్నెల్‌తో సహ కాలువ పనులు కూడా 80 శాతం అప్పుడే పూర్తయ్యాయి అన్నారు. టీఎంసీల పెంపకం వల్ల మరికొంత ముంపుకు గురైతే ఆ సమస్యను సామరస్యంగా పరిష్కరించలేని అసమర్థుడు ఎమ్మెల్యే అని పొన్నం అన్నారు. భూనిర్వాసితులతో దురుసుగా ప్రవర్తించి నీ ఓటర్లే అయినప్పటికి వాళ్ల పట్ల మీరు వ్యవహరించిన తీరు ప్రజలందరికి తెలుసు అన్నారు. సమర్ధవంతమైన ఎమ్మెల్యేగా ఉంటే సిద్దిపేట జిల్లాలో హుస్నాబాద్‌ను కలిపినపుడు ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. రాజకీయానికి తలొగ్గి, మీ సమర్ధత లేదు కాబటే నిస్సహాయిలుగా ఈ ప్రాంత ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా సిద్దిపేటలో కలిపితే ప్రేక్షకపాత్ర వహించడం మీ అసమర్ధతకు కొలమానం కాదా అన్నారు. పార్లమెంట్ సభ్యుడికి సంబంధించి గతంలో ఎంపీగా ఉన్న వినోద్, ప్రస్తుత బండి సంజయ్‌కుమార్‌కలకు పార్లమెంట్ అభివృద్ధి పై చర్చకు రమ్మని పోస్టు పంపితే కనీసం దానిని మీ మాజీ ఎంపీ వినోద్‌కుమార్ దానిని తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. బండి సంజయ్‌కుమార్ మాత్రం తీసుకున్నారని ఆయన తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా స్థానిక శాసనసభ్యుడు పోటీ పడి పని చేయలేదని ఆయన విమర్శించారు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత సమర్ధత అనేటువంటిది నియోజకవర్గ ప్రజల సమస్యలు అత్యంత ప్రాముఖ్యాటువంటిదన్నారు. పెద్ద మెజారిటీతో ఎమ్మెల్యేగా సతీశ్‌కుమార్‌ను గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలు చెప్పుకోదలిచినటువంటి విద్యాసంస్థలు, పారిశ్రామిక వ్యవస్థలను తీసుకురావడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన మండిపడ్డారు. ప్రజల ఆకాంక్షల అభివృద్ధి కోసమే ఎమ్మెల్యే అభ్యర్థిగా అప్లికేషన్ పెట్టడం జరిగిందన్నారు. తెలంగాణ రాక ముందు గౌరవెల్లి ప్రాజెక్టును కుర్చీ వేసుకుని కడతా ఏవడు అడ్డం వస్తాడో చూస్తా అన్న కేసీఆర్ పది సంవత్సరాలైన ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదన్నారు. కాలువలకు సంబంధించి ఎడమ కాలువ ప్రణాళిక లేదన్నారు. ప్రాజెక్టులో నింపిన నీళ్లు ఎక్కడికి పోవాలంటూ ఆయన ప్రశ్నించారు. టూరిస్టు ప్రాజెక్టు తీసుకువచ్చారా, సర్వాయి పాపన్న గుట్టకు సంబంధించి ఏమైనా గొప్ప కార్యక్రమం తీసుకున్నారా అన్నారు. హుస్నాబాద్‌లో చారిత్రాత్మకమైన ఎల్లమ్మ టెంపుల్, కొత్తకొండ వీరభద్రుడు, పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వరస్వామి ఆలయాలను ఎందుకు అభివృద్ధి చేయలేదన్నారు. వజ్రోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో మంత్రి హరీశ్‌రావు హామీ ఇచ్చిన ఆడిటోరియం జి.వో.ను ఎందుకు తీసుకురాలేదన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ఏవరితో పొత్తులుండవు అని చెప్పిన మీ నేత ఇప్పుడు పొత్తులకు ఎందుకు అహ్వానం పలుకుతున్నారని ''మనం'' అడగగా జాతీయ రాజకీయాల్లో భాగంగా ఇండియా అనే కూటమి ద్వారా అన్ని రాజకీయ పార్టీలు బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కూడా బీఆర్ఎస్‌ను గద్దె దించడానికి స్నేహపూర్వక వాతావరణం ఉంటది తప్ప నియోజకవర్గాలు వారి అడిగినట్టు ఇవ్వడమో వీళ్ల అడిగినట్టు ఇవ్వడమో ఉండదన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి మాత్రం కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థి ఉంటాడు పోటీ చేస్తాడని కార్యకర్తలకు తెలుపుతున్నాని ఆయన పేర్కొన్నారు.

మీడియా సమావేశంలో పిసిసి సభ్యుడు కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్తారి రవీందర్, కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్‌కుమార్ నేత, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్, ఆయా మండలాల అధ్యక్షులు బంక చందు, మంద ధర్మయ్య, కంది తిరుపతిరెడ్డి, జంగపల్లి అయిలయ్య, కౌన్సిలరులు వల్లపు రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విద్యాసాగర్, నాయకులు వెన్న రాజు, పూదరి వేణుగోపాల్ గౌడ్, పోలు శ్రీనివాస్, దూలం శ్రీనివాస్‌గౌడ్, పున్న సది, బూరుగు కిష్టస్వామి, గట్టు ప్రశాంత్, తదితరులున్నారు.

## కార్యకర్తలెవరూ అధైర్యపడొద్దు........

హుస్నాబాద్ నియోజకవర్గానికి సంబంధించి పార్టీ నాయకత్వం సిపిఐ నాయకత్వంతో చర్చలు జరిపినటువంటి వార్తల్లో హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరూ అందోళనతో ఉన్నారు. కార్యకర్తలందరూ అధైర్యపడొద్దు అన్నారు. తప్పకుండా అధిష్టానంతో మాట్లాడుతాం చాలా కాలంగా పొత్తుల వాళ్ల జరుగుతున్న లాభ, నష్టాలను పార్టీకి వివరిస్తామన్నారు. భారతీయ జనతా పార్టీని, భారత రాష్ట్ర సమితిలను ఓడించడానికి అందరితో కలిసిపోవాల్సిన అవసరం ఉన్న మేము దానికి సంబంధించిన విషయంలో ఎక్కడ కూడా ఆ విధానాన్ని వ్యతిరేకించక గెలుపు, స్థానికత, అక్కడ ఉండబడే అంశాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం చేయాల్సి ఉంటుందనే మాట పార్టీ నాయకత్వానికి చెబుతాం అన్నారు. గత 30 సంవత్సరాల కాంగ్రెస్ నాయకుడిగా అధిష్టానాన్ని కోరుతానని ఆయన తెలిపారు. మేము ఏవరికి వ్యతిరేకం కాదన్నారు. వాళ్లకు కూడా అందరికి అనేకసార్లు భవిష్యత్తులో బీఆర్ఎస్, బీజేపీలను ఓడించే అవకాశాలు ఉంటాయన్నారు. కార్యకర్తల అభీష్టాన్ని కాపాడేలా రాష్ట్ర నాయకత్వం, ఢిల్లీ నేతలకు వివరిస్తా అన్నారు.

# అభివృద్ధిని చూసి బిఆర్ఎస్‌లోకి భారీ వలసలు

### -మూడవసారి ముఖ్యమంత్రి కానున్న కేసీఆర్

### -బిఆర్ఎస్‌లో చేరిన వారికి ఎమ్మెల్యే రసమయి సాదర స్వాగతం

బెజ్జంకి, ఆగస్టు 28, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి వివిధ పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. సోమవారం రోజున బెజ్జంకి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బేగంపేట, తలారివానిపల్లి గ్రామాలకు చెందిన బీజేపి, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు సుమారు వంద మంది బిఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ విజయానికి యువత కృషి చేయాలని, కాంగ్రెస్ విధానం మూడు గంటల కరెంటు, బిఆర్ఎస్ విధానం మూడు పంటలకు కరెంటు అని, కాంగ్రెస్ అధికారంలోకి రాకముందే రైతు వ్యతిరేక విధానాలు ప్రవేశపెడుతామంటుందని, అలాంటి పార్టీకి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. రైతుబాంధవుడు సీఎం కేసీఆర్ అని, వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటుతోపాటు మూడు కాలాల పాటు నీరు అందించి వ్యవసాయాన్ని పండుగలా మార్చారన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నుండి భారీగా పార్టీలోకి చేరికలు జరుగుతున్నాయన్నారు. ప్రజలంతా ముచ్చటగా మూడవసారి సీఎం కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా నిలబెట్టనున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో రాజాబాబు, అన్నాజి వెంకటేష్



(చిన్న), మెరుకు రజనీకాంత్, కొరివి అమర్, పవన్, ప్రవీణ్, కర్న సంపత్, సపిల్, సుంకె రమేష్, ఏల రాంబాబు, బిట్ల సాయి, దేవరాజు, భోజ అశోక్, ఏల రాజు, ఏల శ్రీకాంత్, సుంకె బాబు, వెన్న అఖిల్, అక్షయ్, అనిల్, పబ్బతి రజనీకాంత్, సాగర్, శ్రీను తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, మండల అధ్యక్షుల పాకాల మహిపాల్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు చింతకింది శ్రీనివాస్ గుప్త, సర్పంచ్ చింతలపల్లి సంజీవరెడ్డి, రావుల మొండయ్య, వంకాయల సరిత నరేష్, బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ ఏల శేఖర్‌బాబుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్‌కు సహకరించండి

### జేఏసి కో ఛైర్మన్ పూర్మ ఆగంరెడ్డి




చేర్యాల, ఆగస్టు 28, మనం న్యూస్ః చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకై సెప్టెంబర్ 2న నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్‌కు ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు సహకరించాలని జేఏసి కో ఛైర్మన్ పూర్మ ఆగంరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం చేర్యాల పట్టణంలోని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలకు విజ్ఞాపన పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరికైన రెవెన్యూ డివిజన్ సాధన కోసం గత కొన్ని సంవత్సరాలుగా అన్ని రాజకీయ పార్టీలు సబ్బండ వర్గాలు ఏకమై పోరాటాలు నిర్వహిస్తుంటే అధికార పాలకవర్గం డివిజన్ అంశాన్ని నిర్లక్ష్యం చేస్తుందన్నా. కనీసం స్పందించకుండా చేర్యాల ప్రాంతంపై వివక్ష చూపిస్తుందన్నారు. డివిజన్ ఏర్పాటు కోసం సెప్టెంబర్ 2న ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిస్తున్నామని, దీనికి అన్ని వర్గాల ప్రజలు, విద్యాసంస్థలు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు అందె అశోక్, మండల కన్వీనర్ బొమ్మగాని అంజయ్య గౌడ్, పట్టణ కన్వీనర్ తాడెం ప్రశాంత్, జేఏసి మండల నాయకులు ఈరి భూమయ్య, కత్తుల భాస్కర్‌రెడ్డి, బండారి సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి విద్యా కోర్సుల్లో చేరడానికి స్పాట్ అడ్మిషన్‌లు

కొండపాక, ఆగస్టు 28, మనం న్యూస్ః కొండపాక మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్ వృత్తి విద్య కోర్సుల్లో చేరడానికి ఈనెల 29న స్పాట్ అడ్మిషన్‌లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రియదర్శిని తెలిపారు. ఫ్యాషన్ డిజైనింగ్ సిజిటిలో 31 సీట్లు ఖాళీగా ఉన్నాయని, అలాగే ఇంటర్ బైపిసిలో 9 సీట్లు ఖాళీ ఉన్నట్లు తెలిపారు. వృత్తి విద్యా కోర్సుతో భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఆసక్తి గల వారు మరింత సమాచారం కోసం 89194 32377 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## మండల స్థాయి స్కూల్ గేమ్స్ క్రీడలు ప్రారంభం



నంగునూరు, ఆగస్టు 28, మనం న్యూస్ః స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే అండర్ – 14, అండర్ – 17 బాలబాలికల మండల స్థాయి వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పాఠశాల క్రీడలను మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డిలు సోమవారం మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు మానసిక ఉల్లాసానికి శారీరక ధారుఢ్యానికి క్రీడలు ఎంతో అవసరమన్నారు. గెలుపు ఓటములను సహజంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మయోజు పద్మ, ఉప సర్పంచ్ రంజిత్ రెడ్డి, నాయకులు ఎనగందుల యాదగిరి, అనగోని పర్శరాములు గౌడ్, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, ఎస్ఎంసి ఛైర్మన్ రాములు, ఫిజికల్ డైరెక్టర్ రాజమౌళి, పిఈటిలు రాజ్ కుమార్, శ్రీనివాస్, ప్రశాంతి నరేష్, రాజు, రమేష్, ఉపాధ్యాయులు ఎల్లం తదితరులు పాల్గొన్నారు.



## మెదక్ నూతన కలెక్టరేట్‌లో మొదటి ప్రజావాణి

### దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సిద్దిపేట/పాపన్నపేట, ఆగస్టు 28, మనం న్యూస్ః ప్రజావాణిలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులు వెను వెంటనే పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మెదక్ నూతన కలెక్టరేట్ సముదాయ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్ఓ పద్మశ్రీతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. పాత కలెక్టరేట్‌లోని అన్ని కార్యాలయాలు ఈనెల 31లోపు నూతన కలెక్టరేట్‌లోకి మారాలని అధికారులను ఆదేశించారు. ఆయా శాఖలకు కేటాయించిన కార్యాలయ గదుదల్లో కాంట్రాక్టర్‌తో అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయించుకొని వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ఆయా శాఖల అధికారులదే అన్నారు. అయితే సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి పింఛన్, డబుల్ బెడ్‌రూమ్‌లు, ధరణి వంటి అంశాలపై మొత్తంగా 73 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈఓ శైలేష్, పిడి డిఆర్‌డిఏ శ్రీనివాస్, డిఏఓ గోవింద్, డిసిఎస్ఓ బ్రహ్మారావు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఎస్ఎస్‌సి బ్యాచ్ మిత్రుల చేయూత



మిరుదొడ్డి, ఆగస్టు 28, మనం న్యూస్ః మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన గొట్టం కోటేశ్వర్ ఇటీవల ప్రమావశాత్తు మరణించారు. విషయం తెలుసుకున్న కోటేశ్వర్ 2009-2010 ఎస్ఎస్‌సి బ్యాచ్ స్నేహితులు వారి కుటుంబాన్ని సోమవారం పరామర్శించి వారికి రూ.12500 ఆర్థిక సాయం అందజేశారు. తమ తోటి మిత్రుడు అకాల మరణం చెందడం చాలా బాధాకరమని, వారి కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌సి బ్యాచ్ మిత్రులు మద్దెల మహేష్, వంగ నవీన్, చింతమడక బాలకిషన్, బెక్కంటి ప్రశాంత్, మొగుల్ల కుమార్, పక్కిరుగల్ల యాదగిరి, సిద్దాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌కు మండల కో ఆప్షన్ సన్మానం



జగదేవ్‌పూర్, ఆగస్టు 28, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండలంలో నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రవణ్‌కుమార్‌ను కో ఆప్షన్ సభ్యులు ఎక్బాల్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎక్బాల్ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు బింగి మల్లేశం, మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యువతీ యువకులకు డ్రైవింగ్ లైసెన్స్‌ల పంపిణీ

–ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

చేర్యాల, ఆగస్టు 28, మనం న్యూస్ః ప్రమాదాలను నివారించడానికి డ్రైవింగ్ లైసెన్స్ ఉపయోగపడుతుందని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. సోమవారం చేర్యాల పట్టణంలోని వీరభద్ర ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన చేర్యాల, మద్దూ, కొమురవెల్లి, దూల్మిట్ట మండలాల యువతీ యువకులకు ఉచిత లెర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్ పత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని, రోడ్డు భద్రత నియమాలు పాటించకుండా చాలామంది ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాల వారు డబ్బులు లేక లైసెన్స్ తీసుకోవడానికి ముందుకు రావడం లేదని, వారి బాధను గుర్తించి మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు ఉచిత లైసెన్స్‌ను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు 15 వేల దరఖాస్తులు వచ్చాయని, వాటిలో ఐదు వేల వరకు లెర్నింగ్ లైసెన్స్‌లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. తనపై భూకబ్జాలు చేస్తున్నారని విమర్శలు చేసినట్లు కాగితాలతో ముందుకు రావాలన్నారు. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి భూకబ్జాల రాయుడని, ఆయన కుటుంబ సభ్యులనే మోసం చేశారన్నారు. ఇక్కడ నాయకులకు డబ్బు ఆశ చూపించే ప్రయత్నం చేస్తున్నాడని, అన్నా అని వస్తే రెండుసార్లు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన సొంత ఖర్చులతో భోజనాలు పెట్టించి గెలిపించానన్నారు. ఇలాంటి వ్యక్తికి ఎవరు నమ్మరన్నారు. అదేవిధంగా అతికొద్ది రోజుల్లో నిరుద్యోగుల కోసం జాబ్‌మేళా నిర్వహించి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉల్లంపల్లి కరుణాకర్, బిఆర్ఎస్



మండల అధ్యక్షులు అనంతుల మల్లేశం, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పెడతల ఎల్లారెడ్డి, ఏఎంసి ఛైర్మన్ సుంకరి మల్లేశం, వైస్ ఛైర్మన్ పూర్మ వెంకట్‌రెడ్డి, కొమురవెల్లి మండల అధ్యక్షులు గీస బిక్షపతి, మద్దూరు మండల అధ్యక్షులు మేక సంతోష్, దూల్మిట్ట మండల అధ్యక్షులు మంద యాదగిరి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్‌నర్సయ్య, వీరన్నపేట సర్పంచ్ కొండపాక బిక్షపతి, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి


### జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి



సిద్దిపేట రూరల్, ఆగస్టు 28, మనం న్యూస్ః ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందే దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి అందిన దరఖాస్తులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా డబుల్ బెడ్‌రూమ్‌లు, ఆసరా పింఛన్‌ల వంటి సమస్యల పరిష్కారానికై 53 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఆయా సమస్యలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వాటిని పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రామ్ రామ్ మహరాజ్ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

### -చింత ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేత



సంగారెడ్డి, ఆగస్టు 28, మనం న్యూస్ః బంజారాల ఆరాధ్య దైవం, భారతదేశంలోని గిరిజనుల కోసం వారిని చైతన్యపరచడానికి వారిని ఆధ్యాత్మికత వైపు మళ్లించడానికై తండాలలో పర్యటిస్తూ బంజారా జాతిని ఏకం చేసిన బంజారా లంబాడా శక్తి పీట్ జాతీయ అధయక్షులు, లంబాడ బంజార గిరినుల ఆరాధ్య దైవం బాలబ్రహ్మాచారి జగద్గురు శ్రీశ్రీశ్రీ సంత్ తపస్వి రామ్ రామ్ మహరాజ్ విగ్రహ ఏర్పాటుకై సంగారెడ్డిలో స్థలం కేటాయించాలని సోమవారం గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింత ప్రభాకర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే స్థలం కేటాయించేలా చూస్తానని మాట ఇచ్చారు. వినతిపత్రం అందించిన వారిలో గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు, సిడిసి డైరెక్టర్ జైపాల్ నాయక్, 29వ వార్డు కౌన్సిలర్ పవన్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి పూల్ సింగ్ నాయక్, ఏఎంసి డైరెక్టర్ పరశురాం నాయక్‌లు ఉన్నారు.




## బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

### సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్రభాకర్

సంగారెడ్డి, ఆగస్టు 28, మనం న్యూస్ః సంగారెడ్డి కాంగ్రెస్ పార్టీకి చెందిన 200 మంది యూత్ కాంగ్రెస్ యువకులు టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్రభాకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. సంగారెడ్డి పట్టణంలోని చింతా ప్రభాకర్ క్యాంప్ కార్యాలయంలో సోమవారం చింతా ప్రభాకర్ వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో పని చేయడానికి బిఆర్ఎస్‌లో చేరడం జరిగిందన్నారు. గత 16 సంవత్సరాలుగా గత పార్టీలో పని చేసినా కనీసం గౌరవం దక్కలేదని, చింత ప్రభాకర్ ఆదరణ, ఆప్యాయత చూసి పార్టీలో చేరినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో చింతా ప్రభాకర్ గెలుపుకు శాయశక్తులా కృషి చేసి చింతా ప్రభాకర్ గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజ్లోకి తీసుకువెళ్లడంలో యువకులు కీలకపాత్ర పోషించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. నూతనంగా పార్టీలో చేరిన వారిని సాదరంగా ఆహ్వానిస్తూ ప్రతి కార్యకర్తను కాపాడుకుంటామన్నారు. వారు ఎన్నుకున్న ఎమ్మెల్యే అందుబాటులో లేకపోయినా అలాంటి నాయకులు మాకొద్దని నిరంతరం పార్టీ కోసం పని చేస్తామని చెప్పడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, నర్సింలు, సిడిసి ఛైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ సిడిసి ఛైర్మన్ విజేందర్‌రెడ్డి, నక్క నాగరాజు గౌడ్, రషీద్, సోహెల్, శ్రీకాంత్, విఠల్, మసూద్ తదితరులు పాల్గొన్నారు.



# వర్షం కోసం ఎదురు చూస్తున్న రైతులు

**-20 రోజులుగా కరుణించని వరుణుడు**

**-ఆందోళనలో మొక్కజొన్న, పత్తి రైతులు**

కొండపాక, ఆగస్టు 28, మనం న్యూస్‌: గత 20 రోజుల నుండి వరుణుడు కరుణించకపోవడంతో మొక్కజొన్న, పత్తి చేలు పూర్తిగా ఎండిపోతున్నాయి. 20 రోజుల క్రితం ఏకధాటిగా కురిసిన వర్షాలకు రైతులు సంతోషంతో నాట్లు వేశారు. కాగా 20 రోజుల నుండి వర్షం పడకపోవడంతో ఏపుగా పెరిగిన మొక్కజొన్న, పత్తి చేలు ఎండిపోగా నాట్లు వేసిన వరి చేను నీరు అందక రైతులు ఆకాశం వైపు ఎదురు చూస్తున్నారు. మండల వ్యాప్తంగా అత్యధిక శాతం వరి వేసినప్పటికీ కొన్ని గ్రామాల్లో పత్తి, మొక్కజొన్న సాగు చేశారు. 20 రోజుల నుండి వర్షం పడకపోవడంతో నీటి తడులిచ్చేందుకు అందుబాటులో లేని చెలక భూములు పత్తి, మొక్కజొన్న పూర్తిగా ఎండిపోయాయి. నల్లరేగడి నేలలో మాత్రం కొంత వరకు పైరు ఆశాజనకంగా ఉన్నప్పటికీ మరో నాలుగు రోజులు వర్షాలు కురియకపోతే అవి కూడా చేతికి అందకుండా పోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. యాసంగిలో రాళ్లవానకు పూర్తిగా నష్టపోయిన రైతులు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందుతుందని ఆశతో ఉన్నప్పటికీ ప్రభుత్వం నష్టపరిహారం అందించలేదు. ఈ పంటైనా చేతికి అందివస్తుందనే ఆశతో సాగు చేస్తే వరుణుడు కరుణించకపోవడంతో రైతన్న దిక్కుతోచని స్థితిలో కాలం వెల్లదీస్తున్నాడు.



## జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శిగా చిలివేరు శ్రీనివాస్‌రెడ్డి



బెజ్జంకి, ఆగస్టు 28, మనం న్యూస్‌: బెజ్జంకి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు చిలువేరు శ్రీనివాస్‌రెడ్డికి రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులు అన్వేష్‌రెడ్డి సిద్దిపేట జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ పార్లమెంట్ మాజీ సభ్యులు పొన్నం ప్రభాకర్, సిద్దిపేట జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డికి బెజ్జంకి మండల కాంగ్రె పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డికి, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఎజ్జంకి మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రొడ్డ మల్లేశం, సీనియర్ నాయకులు శీలం నర్సయ్య, లక్ష్మీపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగాధర హరీష్‌లు పాల్గొన్నారు.

## ఈనెల 30న వికలాంగుల ఎంపిక శిబిరం

**-జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్‌రెడ్డి**

దుబ్బాక టౌన్, ఆగస్టు 28, మనం న్యూస్‌: తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ అలిమ్‌కో సంస్థ నిపుణుల సహకారంతో దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని శారీరక దివ్యాంగులకు అవసరమయ్యే బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్ అందజేయడానికి ఈనెల 30న ఎంపిక శిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి, మహిళా, శిశు, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి కె. రాంగోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరానికి శరీరంలోని దిగువ అవయవాలో తీవ్రమైన వైకల్యం కలిగి ఉండి, ఎగువ అవయవాలు మంచి స్థితిలో ఉండి వాహనం నడపగలిగే వారు అర్హులని, వైకల్య శాతం 80 శాతం పైగా ఉండి, 16 సంవత్సరాల పై ఉండాలన్నారు. అదేవిధంగా నెలసరి ఆదాయం రూ. 15 వేలకు మించకుండా ఉన్నవారు అర్హులని తెలిపారు. ఈ శిబిరానికి హాజరయ్యే వారు తమ ఆదాయ ధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డు, వైకల్య ధృవీకరణ పత్రం, మూడు ఫోటోలు తీసుకురావాలని సూచించారు.

## రైతులకు అందుబాటులో యూరియా ఎరువులు

**-మండల వ్యవసాయ అధికారి వసంత్**



జగదేవ్‌పూర్, ఆగస్టు 28, మనం న్యూస్‌: జగదేవ్‌పూర్ మండల పరిధిలో రైతులకు సరిపడా యూరియా ఎరువులు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి వసంత్ తెలిపారు. రైతులు ఎవరు యూరియా లభించడం లేదని అధైర్యపడవద్దని, ప్రతి రోజు జగదేవ్‌పూర్ మండలంలో సుమారు 700 నుండి వేయి బస్తాలు, రెండు లారీల యూరియా బస్తాలు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. కొందరు రైతులు యూరియా దొరకడం లేదని పెద్ద మొత్తంలో కొని బస్తాలు ఇంట్లో నిల్వ ఉంచుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఈవిధంగా ఇంట్లో నిల్వ చేయవద్దని, రైతులకు సరిపడా ఎరువులు ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా సరఫరాచే ఏయడం జరుగుతుందన్నారు. రైతులు ఎకరాకు సగం బస్తా లేదా ఒక బస్తా మాత్రమే యూరియా వాడాలని, అధిక మోతాదులో వాడితే తెగుళ్లు, పురుగుల ఉధృతి పెరిగి పంట నష్టం జరిగి దిగుబడి తగ్గుతుందన్నారు. కావు రైతులు మోతాదుకు మించి ఎరువులు వినియోగించరాదని సూచించారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి**

**-సిద్దిపేట రూరల్ సిఐ చేరాలు, బెజ్జంకి ఎస్ఐ నరేందర్‌రెడ్డి**



బెజ్జంకి, ఆగస్టు 28, మనం న్యూస్‌: రోజురోజుకు సాంకేతిక పెరుగుతున్న దృష్ట్యా సైబర్ నేరగాళ్లు సైతం కొంత పంథాలు అనుసరిస్తున్నారని, విద్యార్థులు మొబైల్ ఫోన్ వినియోగించే సమయంలో సైబర్ నేరాలకు గురికాకుండా ఉండాలని సిద్దిపేట రూరల్ సిఐ చేరాలు, బెజ్జంకి ఎస్ఐ నరేందర్‌రెడ్డిలు సూచించారు. సోమవారం బెజ్జంకి మండల వడ్లూరు బేగంపేట జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు బాలికలు, మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సిపి శ్వేత ఆదేశాల మేరకు విద్యార్థినీ విద్యార్థులకు ఆయా అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ముఖ్యంగా బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. నిత్యం సెల్‌ఫోన్ ఎక్కువగా వినియోగించే వారు అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే మెసేజ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా పూర్తిగా మోసపోతారని సూచించారు. మహిళల రక్షణకై జిల్లా వ్యాప్తంగా షీ టీమ్‌లు పని చేస్తున్నాయని, ఏదైనా అత్యవసరమైతే వెంటనే డయల్ 100, లేదా షీ టీమ్ వాట్సప్ నెంబర్ 87126 67434, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 94946 39498 నెంబర్లకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బేగంపేట సర్పంచ్ సంజీవరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్లిన చిందం సుభాష్‌కు మున్సిపల్ చైర్మన్ రాజమౌళి సన్మానం

గజ్వేల్, ఆగస్టు 28, మనం న్యూస్‌: గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించి బదిలీపై చేర్యాల వెళ్లిన క్రైమ్ బ్రాంచ్ పోలీస్ చిందం సుభాష్ సోమవారం ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిందం సుభాష్‌ను మున్సిపల్ చైర్మన్ రాజమౌళి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ గజ్వేల్ క్రైమ్ డిపార్ట్‌మెంట్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్న సుభాష్ బదిలీపై చేర్యాల వెళ్తున్న సందర్భంగా ఆయనకు వీడ్కోలు పలకడం జరిగిందని, గజ్వేల్‌లో సుభాష్ సేవలు అద్భుతం అని, ఎక్కడ విధులు నిర్వహించినా మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోఎస్ఐలు శంకర్, యాదగిరిరెడ్డి, అక్కారం సర్పంచ్ బాల్‌చంద్రం, బిఆర్ఎస్ యువ నాయకులు ఎన్నీ సంతోష్, నాయకులు చింత శ్రీను, అజర్, కొమురవెల్లి ప్రవీణ్, యూత్ అధ్యక్షులు గడియారం స్వామిచారి, అహ్మద్, నర్సింలు, వినయ్‌ఎరెడ్డి, వెంకటేష్, నాగభూషణం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయుష్మాన్‌భారత్-ఆరోగ్య శ్రీసేవలు సద్వినియోగం చేసుకోవాలి

**ఆరోగ్య మిత్ర జి. వెంకట్‌రెడ్డి**



తొగుట, ఆగస్టు 28, మనం న్యూస్‌: పేద ప్రజల కోసం అమలవుతున్న ఆరోగ్యశ్రీని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్యమిత్ర వెంకట్‌రెడ్డి సూచించారు. ఆరోగ్య శ్రీ అధికారుల సూచన మేరకు సోమవారం తొగుట సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్ విద్యార్థులకు, సిబ్బందికి ఆరోగ్యశ్రీపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్, ఆరోగ్య శ్రీ పథకంలో ప్రతి కుటుంబానికి సంవత్సరానికి రూ. 5 లక్షల వరకు వైద్యానికి ఖర్చు చేసుకోవచ్చన్నారు. గుండె, కిడ్నీ వంటి పెద్ద ఆపరేషన్‌లు, గర్భాశయ సమస్యలు, అపెండిక్స్ వంటి జనరల్ ఆపరేషన్‌లు 1600కు పైగా జబ్బులకు దీని ద్వారా ఉచిత వైద్యం పొందవచ్చని తెలిపారు. ప్రతి నెట్‌వర్క్ ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ హెల్ప్ డెస్క్ ఉంటుందని, అందులో ఆరోగ్య మిత్ర సిబ్బంది సేవలందిస్తారన్నారు. డిశ్చార్జ్ సమయంలో 11 రోజుల పాటు మందులు, బస్ ఛార్జీలు సైతం ఆసుపత్రి నుండే ఇప్పించి పంపిస్తామన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలి

**-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**

**-వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన కలెక్టర్, అదనపు కలెక్టర్లు**



సిద్దిపేట, ఆగస్టు 28, మనం న్యూస్ ప్రతినిధిః ప్రభుత్వ పథకాలను ప్రణాళికా బద్ధంగా ప్రాధాన్య క్రమంలో అమలు చేయాలని సిఎస్ శాంతి కుమారి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్‌లతో వీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీన హైదరాబాద్‌లో స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా నుండి మున్సిపల్ ఛైర్మన్, ఎంపిటిసి, జెడ్పిటిసి, డిసిసిబి ఛైర్మన్, రైసస సభ్యులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కోటి వృక్షార్చన కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందని, ఇందుకు కృషి చేసిన ప్రతి ఒక్క రికి అభినందనలు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఆసరా పింఛన్ దరఖాస్తులు మూడు రోజుల్లో మంజూరు చేయాలన్నారు. గొర్రెల పంపిణీ పథకం జిల్లాలకు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగునంగా పూర్తి చేయాలన్నారు. గృహలక్ష్మి పథకం వచ్చే వారం రోజుల్లో అసెంబ్లీ నియోజకవర్గానికి 3 వేల చొప్పున లబ్ధిదారుల ఎంపిక, జిల్లా ఇంచార్జ్ మంత్రిచే ఆమోదం తదితర ప్రక్రియ పూర్తవుతుందన్నారు. జిఓ 59 కింద పెండింగ్‌రుసుములు ప్రణాళికాబద్ధంగా చేయాలని, రూ.10 లక్షల కంటే ఎక్కువ రుసుము ఉన్న లబ్ధిదారులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జేపిఎస్‌ల క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేసి 15 నాటికి పత్రాలుఅందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్, అదనపు కలెక్టర్‌లు గరిమా అగ్రవాల్, శ్రీనివాస్‌రెడ్డి, డిఎఫ్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్‌లో మైనార్టీలకు ప్రాధాన్యత లేదు

**-వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే**

**-సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్**

సిద్దిపేట, ఆగస్టు 28, మనం న్యూస్ ప్రతినిధిః మైనార్టీల పక్షాన నిలబడి మైనార్టీల కోసం కృషి చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీయే అని సిద్దిపేట పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో చేరే నాయకులు ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని ఆయన అన్నారు. రాజకీయ స్వార్థం కోసం ప్రజల పక్షాన నిలబడాల్సిందిపోయి పార్టీలు మారడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ వచ్చిందని మర్చిపోవద్దని, రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి చాలా రోజులైనా మైనార్టీ నాయకులు ఇటీవల కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పి బిఆర్ఎస్‌లో చేరడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల అధ్యక్షులు తప్పెట శంకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదరి మధు, యువజన పట్టణ అధ్యక్షులు గయజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సినీ హీరో డా. సుమన్ తల్వార్ జన్మదిన వేడుకలు




సిద్దిపేట రూరల్, ఆగస్టు 28, మనం న్యూస్ః కరాటే బ్రాండ్ అంబాసిడర్, సినీ హీరో డా. సుమన తల్వార్ 64వ జన్మదిన వేడుకలు, రక్షాబంధన్ సందర్భంగా జిల్లా స్థాయి కరాటే బెల్ట్ పరీక్షను ప్రజ్ఞాపూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించారు. ఈ టోర్నీలో ముఖ్య అతిథిగా ఏసిపి రమేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా పోటీల్లో జిల్లా నుండి 120 మంది చిన్నారులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి కరాటే బెల్టులు, ప్రశంసా పత్రాలు సాధించినట్లు కరాటే మాస్టర్ ఆంజనేయులు తెలిపారు. కరాటే బెల్ట్ పరీక్షలో సౌత్ ఇండియా చీఫ్ ఎగ్జామినర్ రాపోల్ సుదర్శన్ హాజరయ్యారని, హీరో సుమన్ చేతుల మీదుగా వారికి అవార్డులు అందించడం జరిగిందన్నారు. అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జోనల్ చీఫ్ భాగ్యరాజ్, సీనియర్ కరాటే మాస్టర్‌లు బాల్‌రాజు, నవీన్, పవన్ కళ్యాణ్, లహరి, ఆకాంక్ష, ప్రవళిక, పవన్, ఎల్లేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి జిల్లా కో ఆప్షన్ రహీమొద్దీన్ సాయం



దౌల్తాబాద్, ఆగస్టు 28, మనం న్యూస్ః దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో ఇటీవల మరణించిన దొడ్డి యాదగిరి కుటుంబానికి జిల్లా కో ఆప్షన్ సభ్యులు రహీమొద్దీన్ ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం తల్లి చనిపోవడం, ఇప్పుడు తండ్రి చనిపోవడంతో ముగ్గురు పిల్లలు అనాథలుగా మారడం ఎంతో బాధాకరమన్నారు. అనాథలుగా మారిన ముగ్గురు పిల్లలకు ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా ఆదుకొని వారి బాగోగులు చూసుకుంటామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మున్సిపల్ కో ఆప్షన్ మహ్మద్ ఆసిఫ్, దుబ్బాక మండల కో ఆప్షన్ ఇస్మాయిల్, మిరుదొడ్డి కో ఆప్షన్ హైమద్, తొగుట కో ఆప్షన్ ఖలీమొద్దీన్, రాయపోల్ కో ఆప్షన్ పర్వేజ్ హైమద్, దౌల్తాబాద్ కో ఆప్షన్ హైమద్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల తుది జాబితా రూపకల్పనకు సహకరించాలి

**డిఆర్ఓ నగేష్**



సంగారెడ్డి, ఆగస్టు 28, మనం న్యూస్ః త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలలో పక్కా ఓటర్ల తుది జాబితా రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని డిఆర్ఓ నగేష్ తెలిపారు. సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్కా ఓటర్ల తుది జాబితా రూపకల్పనకు అన్ని పార్టీల నాయకులు సహకరించాలని ఆయన కోరారు.

## సమగ్రశిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

**సంఘం జిల్లా అధ్యక్షులు బాలకిషన్**

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 28, మనం న్యూస్ః ఎన్నో సంవత్సరాలుగా పని చేస్తూ అన్ని విద్యార్హతలు ఉన్నప్పటికీ తమను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయడం లేదని, ఇప్పటికైనా తమ సమస్యలను గుర్తించి సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సంఘం జిల్లా అధ్యక్షులు బాలకిషన్ కోరారు. సోమవారం సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సిద్దిపేటలో పాత బస్టాండ్ నుండి బిజేఆర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ చాలా కాలంగా సమగ్ర శిక్షలో పని చేస్తున్న తమకు కనీస వేతన పే స్కేల్ అమలు చేయడం లేదని, ఇప్పటికైనా ప్రభుత్వం తమను గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని కోరారు. ప్రతి ఉద్యోగికి జీవిత భీమా రూ. 10 లక్షలు, ఆరోగ్యబీమా రూ. 5 లక్షల సౌకర్యం కల్పించాలని, సమగ్ర శిక్షలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులకు 120 రోజుల ప్రసూతి సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యాశాఖలో భర్తీ చేసే ఉద్యోగాల్లో తమకు వెయిటేజీ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా తమ సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

## ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయం వాడాలి



సిద్దిపేట అర్బన్, ఆగస్టు 28, మనం న్యూస్ః పట్టణ ప్రజలందరూ ప్రతినిత్యం ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువులకు బదులు ప్రత్యామ్నాయాలు స్వచ్ఛ సిద్దిపేటకు అడుగులు వేయాలని 37వ వార్డు కౌన్సిలర్ సాకి బాల్‌లక్ష్మి ఆనంద్ అన్నారు. ఆదివారం రోజున కోమటి చెరువుపై నిర్వహించిన మెగా డ్రోన్ షోను వీక్షించడానికి వచ్చిన వీక్షకులు ప్లాస్టిక్ బాటిళ్లను, ఆహార పదార్థాల కవర్లను ఎక్కడ పడితే అక్కడ వేయగా సోమవారం ఉదయం వాటిని తొలగించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్‌ను మితంగా వాడాలని, ప్లాస్టిక్ వాడడం వల్ల జరిగే అనర్థాలను తెలుపుతూ పట్టణ ప్రజలు స్వచ్ఛ సిద్దిపేటకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కన్నయ్యగారి చంద్రశేఖర్‌రెడ్డి, డా. బాలసుందరం, నర్సింహారెడ్డి, గుర్రం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన సిద్దిపేట క్రికెటర్

**-సీఎం కేసీఆర్ సమక్షంలో పార్టీలో చేరిక**



సిద్దిపేట, ఆగస్టు 28, మనం న్యూస్ ప్రతినిధిః సిద్ది పేట నుండి క్రికెట్‌లో రాణిస్తున్న క్రికెట్ దిగ్గజంమ హమ్మద్ ఇఫ్తాకర్, వారి కుమారుడు అరీబొద్దీన్‌లు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. సోమవారం రోజున హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను వారు మ ర్యాదపూర్వకంగా కలిసి మా ట్లాడారు. ఈ సందర్భం గా వారిని సీఎం కేసీఆర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి సిద్దిపేట విషయాలపై వారిని అడిగి తెలుసుకు న్నారు. ఇఫ్తాకర్ కేసీఆర్‌కు ముందస్తుగా రక్షాబంధన్, వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా అరీబొద్దీన్‌కు పార్టీలో తగిన ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. పార్టీ అభివృద్ధి కోసం శాయశక్తులా కృషి చేస్తామని, వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయానికి తమవంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.